**గంగా శరణ్**
**వర్సెస్**
**రామ్ చరణ్ రామ్ గోపాల్**

1952
నవంబర్ , 1

**(హరిలాల్ కానియా, ప్రధాన న్యాయమూర్తి., ఫజల్ అలీ మరియు మెహర్ చంద్ మహాజన్ న్యాయమూర్తులు.)**

భారత ఒప్పంద చట్టం (ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ ) (1872/1), ఎస్.56 – ఒక ప్రత్యేక మిల్లు తయారు చేసిన వస్తువులను సరఫరా చేసిన వెంటనే – అందచేయడానికి కాంట్రాక్టు – ఒప్పందం యొక్క రూపకల్పన – సమయంలోగా వస్తువులు అందచేయకపోవడం – ఆచరణ క్షమార్హమా – ఒప్పంద భంగ సిద్ధాంతము.

17 వ నవంబర్ 1941 నాటికి 61 బేళ్ళ వస్త్రాన్ని , అప్పీలుదారునికి అందచేస్తామని అంగీకరించారు. మాగసర్, బడి 15 , సంవత్ 1998 వరకు సరకును తయారు చేసిన వెంటనే సరఫరా కొనసాగిస్తామని.... విక్టోరియా మిల్లు యొక్క సరకును సరఫరాను కొనసాగిస్తాము, సదరు మిల్లు సరఫరా చేసిన వెనువెంటనే ........మేము మిల్లు తయారు చేసిన పైన పేర్కొన్న సరకు నుండి ...... మేము సరకు అందచేతను కొనసాగిస్తాము" అని ఒప్పందము ఏర్పాటు, సరకు అందజేయని కారణంగా నష్ట పరిహారం దావాలో, 17 వ తేదీ నవంబర్ , 1941 న విక్టోరియా మిల్లుల నుండి సరకు తమకు అందకపోవడం వలన, తాము అడ్డుకోలేకపోయిన ఒప్పంద (కాంట్రాక్టు)సందర్భంలో నిర్వర్తన అసాధ్యమైన కారణంగా , భారత ఒప్పంద చట్టం (ఇండియన్ కాంట్రాక్టు చట్టం) , సెక్షన్ 56 , ప్రకారం ఒప్పందం (కాంట్రాక్టు) చెల్లదని ప్రతివాదులు వాదించారు:

(i) విక్టోరియా మిల్లులు ద్వారా ప్రతివాదులు సరకు సరఫరా చేస్తేనే సరకు అందచేయబడుతుందని ఒప్పందానికి (కాంట్రాక్టు) సరియగు రూపకల్పన చేయలేదు. "మిల్లులు ద్వారా చేయబడినవి" అనే పదములు సరఫరా చేయాల్సిన సరకుల వర్ణన మాత్రమే మరియు "అది తయారు చేయబడిన వెంటనే" మరియు "సదరు మిల్లుచే మాకు సరఫరా చేయబడిన వెంటనే" అనేవి అందచేయు

ప్రక్రియను తెలియజేయును. అందువలన , ఒప్పంద (కాంట్రాక్టు) నిర్వర్తన అసంభవ సిద్ధాంతమును అన్వయించటానికి, ఇది కేసు కాదు.

(ii)ఒప్పందం రూపకల్పన కాకుండా కూడా , విక్టోరియా మిల్లులతో సరకు కోసం ఆర్డరు ఇచ్చినట్లు చూపనందువలన, మరియు అయినా మిల్లులు సరఫరా చేయడంలో విఫలమయ్యారు , సరఫరా కోసం ఒప్పందం (కాంట్రాక్టు) యొక్క స్పష్టమైన ఉల్లంఘన ఉన్నది. అప్పీలుదారుడు నష్ట పరిహారములు పొందడానికి అర్హుడు.

హరనందరాయ్ వర్సెస్ ప్రగ్దాస్ (ఎల్.ఆర్.15 ఐ.ఎ. 9) మరియు బ్రిటిష్ మూవీటోన్ న్యూస్ వర్సెస్ లండన్ సినిమాస్ [1951] (2 ఎ.ఇ.ఆర్. 617) ఆధారము.

సివిల్ అప్పిల్లేట్ అధికార పరిధి: సివిల్ అప్పీల్ నెం.56/1951.

కాన్పూర్ , సివిల్ మరియు సెషన్స్ జడ్జి , ఓ.ఎస్.నెం.34/1942 లో 19.01.1943 డిక్రీ నుండి వెలువడిన అప్పీలు నెం. 240/1943 లో , అల్హాబాద్ హైకోర్టు యొక్క (మాలిక్ మరియు వలి ఉల్లాహ్ , జె.జె.) తీర్పు మరియు డిక్రీ నుండి ప్రస్తుత అప్పీలు.

అచ్రూరామ్ (ఆయనతో పి.ఎస్. సఫీర్) వాదుల తరపున.

ఎస్.పి. సిన్హా (ఆయనతో కె.ఎన్.అగ్గర్ వాలా) ప్రతివాది తరపున.

1వ తేదీ నవంబర్ , 1951. కోర్టు తీర్పును చెప్పినవారు:

ఫజల్ అలీ న్యాయమూర్తి. – ఒప్పందం భంగం (కాంట్రాక్టు భంగం) పై ప్రతివాది సంస్థ నుండి నష్టపరిహారము కొరకు అప్పీలుదారుడు దాఖలు చేసిన దావాలో విచారణ కోర్టు యొక్క తీర్పును వ్యతిరేకించిన అలహాబాద్ హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ప్రత్యేక అనుమతి ద్వారా వచ్చిన అప్పీలు.

1941 , ఏప్రిల్ 10 మరియు 18 వ తేదీల మధ్య కక్షిదారులు 5 ఒప్పందాలు(కాంట్రాక్టులు) కుదుర్చుకున్నారనియు, దీని ద్వారా కాన్పూరు న్యూవిక్టోరియా మిల్లులు , మరియు రాంపూర్ రాజా టెక్స్ టైల్ మిల్లులు , ఉత్పత్తి చేయు కొన్ని ప్రత్యేకతలు కల్గిన 184 వస్త్ర బేళ్లను అప్పీలుదారునికి సరఫరా చేయడానికి బాధ్యత తీసుకుందని స్పష్టమౌతుంది. 99 బేళ్లను మాత్రమే చేపట్టగా మిగిలిన 99 బేళ్ళ గురించి వివాదముంది. 1941 , అక్టోబర్ 17 న కక్షిదారుల మధ్య ఒప్పందం కుదిరింది. 61 బేళ్లను , ప్రతివాది సంస్థ , అప్పీలుదారునికి సరఫరా చేయాలని మరియు , తేదీ 17.11.1941 నాటికి సరకు అందచేయాలని అంగీకరించబడింది. ఒప్పందంలోని మూలం (ఎగ్జిబిట్ 4) ఈ క్రింది విధంగా:

"కింద పేర్కొన్నట్లుగా 61 బేళ్ళు మేము మీకు ఇవ్వాలి.

మాగ్సర్ బడి 15 సంవత్ 1998 వరకు అవి తయారైన వెంటనే సరకులను పంపడాన్ని మేము కొనసాగిస్తాము. విక్టోరియా మిల్లులు మాకు అందచేసిన వెంటనే మీకు మేము సరకు సరఫరాను కొనసాగిస్తాము.

(వస్త్రము యొక్క ప్రత్యేకతలు ఇక్కడ ఇవ్వబడినవి)

మిల్లుచే తయారు చేయబడిన పైన పేర్కొన్న సరకు నుండి , మాగ్సర్ బడి 15 వరకు సరకును సరఫరా చేస్తూనే వుంటాము."

61 బేళ్లు సరఫరా చేయబడనందు వలన , 20 నవంబర్ , 1941 లో అప్పీలుదారుడు ప్రతివాది సంస్థకు టెలిగ్రామ్ ద్వారా నోటీసు ఇచ్చారు, అది ఈ క్రింది ప్రభావంతో:-

"బ్యాంకు ద్వారా మా 61 బేళ్లను అందచేయండి. అలా కానట్లయితే మూడు రోజులలోగా దావా"

ఈ నోటీసుకు అప్పీలుదారునికి ఏ సమాధానము రాలేదు , అందుచేత ఆయన దావా చేశారు , దీని నుండి 23.04.1942 న , రూ. 9 ,808/- సుమారు మొత్తాన్ని క్లెయిము చేస్తూ ప్రస్తుత దావా వచ్చినది ఆతని ప్రకారం , సరకు కోసం ఒప్పందం (కాంట్రాక్టు) చేసుకున్న దాని మార్కెట్ రేటు పెరుగుదల వలన కల్గిన నష్టం మరియు ఖర్చులు మరియు వడ్డీ కూడా కలిసి ఉన్నవి. అనేక కారణాలపై ప్రతివాది – సంస్థ దావాను ప్రతిఘటించింది , వారి నియంత్రణకు వీలుకాని పరిస్థితుల వలన కాంట్రాక్టు భగ్నమైన కారణము మాత్రమే వాది యొక్క ముఖ్య వాదన, దానితో మాత్రమే ఈ అప్పీలుకు సంబంధము మరియు అప్పీలుదారుని దావా విఫలమౌతుంది. ఈ వాదనను విచారణ కోర్టు ప్రతికూలంగా తిరస్కరించింది, కానీ హైకోర్టు సమర్థించింది, అందువలనే ప్రస్తుత అప్పీలు.

ఈ అప్పీలులో తలెత్తే ఏకైక అంశం ఏమిటంటే , భగ్నమైన ఒప్పందం (కాంట్రాక్టు) అను సిద్ధాంతాలను వర్తింపచేయడానికి కేసులోని పరిస్థితులకు ఏదైనా ఆధారమున్నదా , అనేది , ఈ దేశానికి సంబంధించినంత వరకు , 1872 , ఇండియన్ కాంట్రాక్టు చట్టం సెక్షన్లు 32 మరియు 56 లో ఈ సిద్ధాంతములో చేర్చబడినవి.

హైకోర్టు తీర్పుపై దాడికి ముఖ్య కారణాలు:–

(1) ఇరు పక్షదారులు ఆధారపడిన 17.10.1941 తేదీ ఒప్పందాన్ని (ఎగ్జిబిట్ –4) తప్పుగా చదివిందని; మరియు
(2) కేసులోని వాస్తవాల కన్నా సంగ్రహన్యాయి సిద్దాంతముపై ఎక్కువ దృష్టి పెట్టారని

మా అభిప్రాయములో ఈ రెండు వాదనలు సరియైనవే.

ఒప్పందాలపై హైకోర్టు ఉంచిన నిర్మాణలు మరియు దాని ముగింపులపై ఆధారంగా , వలి ఉల్లా. జె., యొక్క ప్రముఖ తీర్పులోని సంగ్రహ విషయం ఈ క్రింది విధంగా:–

" 'ఎప్పుడు–అయితే', ప్రతివాది సరకును వాదికి సరఫరా చేయాలని పార్టీలు ఉద్దేశించినట్లు నాకు అనిపిస్తుంది. విక్టోరియా మిల్లులచే ప్రత్యేక సరకు తయారు చేసిన సందర్భంలో మాత్రమే , 17.10.1941 మరియు 17.11.1941 మధ్య ప్రతివాదికి సరఫరా చేయబడినవి. నిర్వర్తనకాలంలో ఒప్పందం చేసుకున్న ప్రాథమిక భావన ఉనికిలో లేకుండా పోతే , ఆ తర్వాత ఒప్పందాన్ని పూర్తి చేయగలగడం ప్రతివాదికి అసాధ్యమైతే , ఒప్పందము , అసాధ్యత వలన ఒప్పందం నుండి విడుదల చేయాలని నిర్ణయించాలి."

హైకోర్టు సూచించిన నిర్మాణాన్నే , హరనాథ్ రాయ్ వర్సెస్ ప్రగ్దాస్ [(1888) ఎల్.ఆర్. 15 ఐ.ఎ. 9] కేసులో ప్రతివాదులు , అదే రకమైన ఒప్పందంలో ప్రయత్నించారు , కానీ ప్రైవీ కౌన్సిల్ దాన్ని తిరస్కరించింది. ఆ కేసులో సరకు సరఫరా గురించి ఏర్పాటు ఈ క్రింది విధంగా:–

"సదరు సరకును, మిల్లుల నుండి అందిన వెంటనే వాటి డెలివరీని తీసుకోవాలి".

ప్రభుత్వంలో కొన్ని ఒప్పందాలను పూర్తి చేయుటలో , మిల్లులు ప్రతివాదితో వారి ఒప్పందాన్ని పూర్తి చేయుటలో విఫలమైనారు. తత్ఫలితంగా వాదులకు సరకును ప్రతివాదులకు సరఫరా చేయలేకపోయారు. ప్రైవీ కౌన్సిల్ ముందు తలెత్తిన ప్రశ్నలు , ఒప్పందము యొక్క భావము మరియు దాని నిర్వహణ భగ్నమైందా, మరియు ప్రైవీ కౌన్సిల్ ఈ క్రింది పదాలలో వాటిని పరిష్కరించెను:–

"మిల్లులనుండి సరకు ఎప్పుడు అందనున్నాయో అప్పుడు ' అను పదాలను "ఎప్పుడైతే అప్పుడు మిల్లులనుండి అందనున్నాయో" అన్నట్లుగా అర్థం చేసుకోవాలని సూచించబడినది. ఇది పదాలను మార్చడం వాయిదాలపై , పరిమాణాలు మరియు సరఫరా చేయడానికి సమయాలను నిర్ణయిస్తుంది ,

బట్వాడా చేయడానికి, బాధ్యతకుముందు షరతుగా మరియు కొత్త ఒప్పందాన్ని చేస్తుంది. పదాలు నిర్వర్తన విధానాన్ని ఖచ్చితంగా నియంత్రించును. కానీ , నిర్ణయించబడిన గరిష్టంగా అమ్మిన పరిమాణాన్ని తగ్గించవు, లేక అట్టి సరకు మిగులు సంవత్సరం మిల్లులు , ప్రతివాదులకు అందచేయగల సరకు 864 బేళ్ళు మించకుండా అమ్మకాన్ని కుదించవు.”

న్యాయమూర్తులు గమనించడం కొనసాగించారు:–

సరకు రావాల్సిన మిల్లులు , నిస్సందేహంగా ఉనికిలో కొనసాగుతున్నాయని భావించబడింది , దాన్ని అనుసరించనప్పటికీ, అటువంటి బేరము మరియు అమ్మకంలో, మిల్లుల మూసివేత లేక నాశనము, మూడవ పక్షములమధ్య ఒప్పందమును ప్రభావితం చేస్తుంది, దీనిపరంగా సంపూర్ణమైనది; కానీ మిల్లులు ఉనికిలో కొనసాగుతున్నాయి మరియు అట్టి సరకు ఉత్పత్తిని కొనసాగిస్తున్నాయి , అవి తయారు చేసినది ఎవరికో సరఫరా చేసినది వేరెవరికో.

మేము ప్రీవీ కౌన్సిల్ యొక్క తార్కికంతో ఏకీభవిస్తున్నాము , వారితో వున్న పరిగణనలు , మేము ఆందోళన చెందుతున్న ఒప్పందంయొక్క నిర్మాణాన్ని తప్పనిసరిగా నియంత్రించాలని మా కనిపిస్తున్నది. విక్టోరియా మిల్లుద్వారా ప్రతివాది సంస్థకు సరఫరా చేయడం సరకుల డెలివరీ అనిశ్చితార్ధంగా (కాంటీంజెంట్) జరిగిందని అర్ధాన్ని చెప్పే ఒప్పందం లాగా మాకనుపించుట లేదు. సరకు పూర్తిగా సరఫరా చేయబడని అవకాశం గురించి పార్టీలు అప్పుడైనా ఆలోచించినట్లు మేము కనుగొనలేదు “మిల్లు ద్వారా సిద్ధం చేయబడింది” అను పదాలు సరఫరా చేయాల్సిన సరకుయొక్క వర్ణన మాత్రమే, “అది సిద్ధం చేయబడిన వెంటనే” మరియు “సదరు మిల్లు ద్వారా సరఫరా చేయబడిన వెంటనే” అను వ్యక్తీకరణలు , కేవలం సరఫరా ప్రక్రియను తెలియజేయును. మనం అర్ధం చేసుకోవాల్సింది కొంతవరకు సాధారణ రూపంలో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందమని గుర్తుంచుకోవాలి మరియు సూచన చేసిన సందర్భంలో లార్డ్ సమ్మర్ మాటలను ఉపయోగిస్తే” అన్ని సందర్భాలలో కొన్ని సరకులను కొనుగోలు చేయడానికి వ్యాపారి తనను తాను బద్ధునిగా చేసుకోవడంలో ఆశ్చర్యపడాల్సింది ఏమి లేదు , అది ధర మరియు మార్కెట్ అంచనాలకు సంబంధించిన అంశము” ఒక ఒప్పందముయొక్క సరియైన నిర్మాణము ప్రయోగించిన పదాల అంతరార్ధముపై ఆధారపడాలి అంతే కానీ ఆ తర్వాత పార్టీలు ఏం

చెప్పాలనుకున్నారో దానిపైకాదు , దానిగురించి పార్టీలు ఏం చెప్పారు , ముఖ్యంగా దాన్ని ప్రస్తావించడం ముఖ్యం.

ఒప్పందం యొక్క నిర్మాణం కాకుండా , ప్రతివాదుల అభ్యర్థన వారి స్వంత ఒప్పుదలలపై విఫలమౌతాయని మాకనిపిస్తుంది. తన సాక్ష్యములో , 20 వ తేదీన నవంబర్ , 1941 గల టెలిగ్రామ్ నోటీసు అందుకున్న సమయంలో 61 బేళ్ళ వస్త్రాన్ని ఏ ఇతర వ్యక్తికి విక్రయించలేదని పేర్కొన్నాడు (ఎక్జిబిట్–1). అందువలన , ఒప్పంద ఉల్లంఘన జరిగిందని ఆరోపించబడిన సమయంలో , 61 బేళ్ళ ఒప్పంద సరకును సరఫరా చేసే స్థితిలో ఉన్నానని, ఆయన స్వంత ఒప్పుదల, ఇదిలా వుండగా ఒప్పందాన్ని నిర్వర్తించటం అసాధ్యమైందని మేము చెప్పలేక పోతున్నాము. ఏమైనా అంశాలు అక్కడితో ఆగలేదు. మిల్లు కంపెనీయొక్క గుమాస్తా గురు ప్రసాద్, ప్రతివాదుల రెండవ సాక్షి, ఈ క్రింద ప్రభావంతో ఒక ముఖ్య వాఙ్మూలన్నిచ్చారు:–

"వినియోగదారులందరూ వారికి కావల్సిన వాటిని సేల్స్ మేనేజర్ ముందుంచుతారు. కావల్సిన సరకు సిద్ధమైతే , వాటిని వినియోగదారులకు అమ్ముతారు మరియు ఒక వేళ సిద్ధంగా లేకపోతే మరియు వినియోగదారులు వాటిని తయారుచేయాలని కోరితే , అవి తయారైన తర్వాత వాటిని వినియోగదారునికి అందచేస్తారు. మిల్లువద్ద ఆర్డర్ బుక్ నిర్వహించబడుతుంది"

విక్టోరియా మిల్లులలో , వాడుక ఇలా వుంటుండగా , ఒప్పంద సరకు ఉత్పత్తి కొరకు మిల్లుకు ఆర్డరు ఇచ్చినట్లు మరియు ఐనా మిల్లు సరకు సరఫరాలో విఫలమైనట్లు ప్రతివాదులు చూపాలి. ప్రతివాదులు ఏ సాక్ష్యమును చూపలేదు. ఒప్పందంలో పేర్కొన్న కాలంలోగా సరకు సరఫరా సాధ్యం కాకపోవచ్చని హై కోర్టు భావించింది. కానీ ఆ వాంగ్మూలాన్ని బలపర్చు ఏ సాక్ష్యము లేదు.

ఈ పరిస్థితులలో స్పష్టంగా ఒప్పంద భంగము సిద్ధాంతాన్ని సూచించే సందర్భము లేదు. ఈ సిద్ధాంతము అనేక కేసులలో వివరించబడింది, అందులో కొన్నిటిని హైకోర్టు తీర్పులో ప్రస్తావించబడినవి , కానీ దీనికి సంబంధించిన తాజా ప్రకటన బ్రిటిష్ మూవీటోన్ వర్సెస్ లండన్ సినిమాస్ (1951) ఏ ఇ ఎల్ ఆర్ 617 లో వైకౌంట్ సైమన్ యొక్క ఉపన్యాసంలో వుంది , అందులో , గత కేసు ఎఫ్.ఏ. టాంప్లిన్ ఎస్.ఎస్.కం.లిమిటెడ్ వర్సెస్ ఆంగ్లో –మెక్సికన్ పెట్రోలియం ప్రొడక్ట్స్ కం. లిమిటెడ్ [1916]

ఏ.సి.403, 404 కేసులో ఎర్ల్ లోరేబర్న్ యొక్క ఈ క్రింది సిద్ధాంతము ఆమోదించిన దాన్ని లార్డ్ ఛాన్స్ లర్ ప్రస్తావించారు.

"...కోర్టు ఒప్పందాన్ని మరియు చేసుకున్న పరిస్థితులను పరిశీలించవచ్చు మరియు పరిశీలించవల్సియుంటుంది, మారదనికాదుకానీ దానిని వివరించడానికి మాత్రమే, దాని స్వభావంనుండి పార్టీలు తమ బేరసారాల్ని తప్పనిసరిగా ఒక నిర్ధిష్ట విషయం లేదా పరిస్థితుల స్థితి కొనసాగిస్తాయో లేదో చూసుకోవాలి మరియు వారు తప్పక అలా చేసివుంటే అప్రభావానికి ఒక షరతు సూచించబడుతుంది. అది ఒప్పందంలో వ్యక్తీకరించబడనప్పటికీ... ఏ న్యాయస్థానానికి దోష విముక్తి చేసి అధికారం లేదు , కానీ అది ఒప్పందం యొక్క స్వభావంనుండి ఊహించవచ్చును మరియు చుట్టుముట్టుకున్న పరిస్థితులు , వ్యక్తీకరించబడని షరతు, పార్టీలు కుదుర్చుకున్న ఒప్పందానికి పునాది"

ఈ దేశంలోని న్యాయస్థానాల విషయానికి వస్తే , 1872 , ఇండియన్ కాంట్రాక్టు ఎక్ట్ సెక్షన్ 32 మరియు 56 లో పొందు పర్చిన చట్టాన్ని ప్రథమంగా చూడాలి. ఈ సెక్షన్లు ఈ క్రింది విధంగా:

"32. భవిష్యత్తులో అనిశ్చిత సంఘటన ఏదైనా జరిగితే , ఏదైనా చేయాలా ఏదైనా చేయకూడని ఆ కస్మిక ఒప్పందాలు ఈ సంఘటన జరిగేవరకు చట్టం ద్వారా అమలు చేయబడవు."

"56. స్వతహాగా అసాధ్యమైన ఒక చర్య నిర్వర్తించడానికి ఒప్పందమే చెల్లదు. ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత , అసాధ్యమైనదైన , లేక ఒక సంఘటన కారణంగా , వాగ్దానము చేసినవాడు దానిని నిరోధించలేనిదైతే , అది చట్ట వ్యతిరేకమైనదైతే , నెరవేర్చడం అసాధ్యమైనదైన, చట్ట వ్యతిరేకమైనదైనా అది చెల్లనిదౌతుంది..."

మేము ఇంతకుముందు చెప్పినట్లుగా , భవిష్యత్తులో జరుగబోవు అనిశ్చిత సంఘటన , జరగడంవలన ఒప్పందము అమలు సెక్షన్ 56 లో లేదా ప్రతివాదులు ముందుంచిన అభ్యర్ధనను ఔచిత్యమున్న సెక్షన్ 56 లో రెండవ పెరాయైన ఏకైక నిబంధన కిందకి ప్రస్తుత కేసు పరిధిలోకి రాదు , స్పష్టంగా, అతని స్వంత అశ్రద్ధ వలన , ఒప్పందం అమలులో విఫలమైనప్పుడు ప్రతివాది ఒప్పంద భంగ సిద్ధాంతాన్ని ఉపయోగించుకోలేదు.

ఆ ప్రకారంగా మేము అప్పీలును అనుకూలంగా స్వీకరిస్తాము. హై కోర్టు తీర్పును రద్దు చేశాము , విచారణ కోర్టు డిక్రీ యధాస్థితికి తేబడింది. అప్పీలుదారు తన ఖర్చులను అంతటా పొందే హక్కు కలిగి వుంటారు.

అప్పీలు స్వీకరించబడింది.

అప్పీలుదారుని ఏజెంటు: ఆర్.ఎస్.నరూలా

ప్రతివాది ఏజెంటు: ఎస్.ఎస్.శుక్లా